క్లుప్తంగా

కనులపండువగా గోదాదేవి, రంగనాథుడి కల్యాణం



నెల్లూరు(బృందావనం): ధనుర్మాస ముగింపును పురస్కరించుకొని గాంధీబొమ్మ సమీపంలోని టీవీఎస్ కల్యాణ సదన్‌లో గోదాదేవి, రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని సింహపురి సంక్రాంతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తొలుత స్వామి, అమ్మవారిని గాంధీబొమ్మ సమీపంలోని వరసిద్ధి వినాయక ఆలయం నుంచి టీవీఎస్ కల్యాణ సదన్ వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. తిరుప్పావై పాశుర ప్రవచనాన్ని సింగరాచార్యులు నిర్వహించారు. రామకృష్ణ ఆచార్యులు, సింహపురి సంక్రాంతి ఉత్సవ సమితి అధ్యక్షుడు రంగరాజన్, కల్యాణ సదన్ మేనేజింగ్ ట్రస్టీ ఫణిరత్నం, పేటేటి భాస్కర్, కాంచన, రాజేశ్వరరావు, రాజ్యలక్ష్మి దంపతులు, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిట్టి సత్యనాగేశ్వరరావు, సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా భోగి



నెల్లూరు(బృందావనం): మినీబైపాస్‌లోని ఓ నర్సరీలో సంక్రాంతి సంబరాలను శనివారం నిర్వహించారు. సంప్రదాయంగా భోగి మంటలు వేసి.. చిన్నారులపై భోగి పండ్లు పోశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గోవిందరాజు సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం

నెల్లూరు(క్రైమ్): వృద్ధుడు అదృశ్యమైన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల సమాచారం మేరకు.. పద్మావతినగర్‌లోని సాయిబాబా మందిర సమీపంలో నివాసం ఉంటున్న మాలకొండయ్య ఇంట్లో గొడవపడి గురువారం ఎటో వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టినా ప్రయోజనం లేకపోవడంతో బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



నెల్లూరు(మినీబైపాస్): సంక్రాంతిని పురస్కరించుకొని నగరంలోని రాజేంద్రనగర్‌లో రంగవల్లుల పోటీలను బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలకు దాదాపు వంద మంది మహిళలు హాజరయ్యారు. విజేతలుగా నిలిచిన హేమలత, శాంతి ప్రియ, గాయత్రికి నగదు బహుమతులను అందజేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌సింగ్, గిరిజ, అలిమేలు శ్రీను, నేతలు కార్తీక్, చెంగయ్య, పెంచలయ్య, సాయికుమార్, అమిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్ల అందజేత

ఉజ్వల పథకం ద్వారా 12 మందికి గ్యాస్ కనెక్షన్లను ఉచితంగా పంపిణీ చేశారు. చిన్నబజార్‌లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన



మనుబోలు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేస్తున్నారని పీఏసీఎస్ చైర్మన్ మారంరెడ్డి ప్రదీప్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని మడమనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం 8వ తరగతి విద్యార్థులు 35 మందికి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మార్చేందుకు నాడు – నేడును ప్రవేశపెట్టారన్నారు. బడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం, బ్యాగ్‌లు, బూట్లు, పుస్తకాలు అందజేశారన్నారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. అమ్మఒడి, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాల ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. ఎంఈఓ శేషాద్రివాసు మాట్లాడుతూ విద్యార్థులు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండూరు రామచంద్రారెడ్డి, గుమ్మా నరేష్, ఇండ్ల గోపి, షేక్ మస్తాన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ అభినందనీయం

• ఎమ్మెల్యే అనిల్‌కుమార్



మాట్లాడుతున్న అనిల్‌కుమార్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): సంక్షేమ సంఘాన్ని ప్రారంభించి పేదలకు సహాయ, సహకారాలను అందించేలా కార్యక్రమాలను చేపట్టడాన్ని నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ అభినందించారు. ఎన్టీఆర్‌నగర్‌లోని చెరకుతోట వద్ద నెల్లూరు నగర నియోజకవర్గ రెడ్డి సంక్షేమ సంఘ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. రెడ్డి సంక్షేమ సంఘ కార్యాలయం ద్వారా అవసరమైన సేవలను అందించేందుకు ముందుకొచ్చిన అసోసియేషన్‌ను అభినందించారు. పార్థీవదేహాలను పెట్టేందుకు వీలుగా ఫ్రీజర్ బాక్సులను ఏర్పాటు చేశారన్నారు. రెడ్డి సామాజికవర్గ ఆశీస్సులతో తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని చెప్పారు. రానున్న ఎన్నికల్లోనూ తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గోతం అరుణ, వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, కిన్నెర ప్రేమ్‌కుమార్, రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, ధనుజారెడ్డి, తుంగా ఇందూధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ల ఆవిష్కరణ



నెల్లూరు(దర్గామిట్ట): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని జిల్లాకు చెందిన పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం అసోసియేషన్ క్యాలెండర్‌ను వేమిరెడ్డి ఆవిష్కరించారు. ఫౌండర్ ప్రెసిడెంట్ గడ్డం హనోక్, జనరల్ సెక్రటరీ రమేష్, ట్రెజరర్ కిశోర్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాజు, సదాశివరావు, జాషువా, శ్యామ్‌ప్రసాద్, సుధీర్‌బాబు, పీటర్ ఆత్మా మీనస్, సునీల్ గావస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(దర్గామిట్ట): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో మేయర్ స్రవంతి, జయవర్ధన్ దంపతులు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీని సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.

సమస్యలను పరిష్కరించరూ..



మాట్లాడుతున్న నేతలు

నెల్లూరు (పొగతోట): గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగుల జేఏసీ నేతలు పాండు బెల్లంకొండ, బాలరాజు కోరారు. నగరంలోని సచివాలయాల అసోసియేషన్ కార్యాలయంలో గ్రామ, వార్డు సచివాలయ జేఏసీ ఆధ్వర్యంలో సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సెక్రటరీలు చైతన్య, మల్లి, కోటి, దినేష్, కిరణ్, కామాక్షి, ఝాన్సీ, దీపిక, కిషన్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ముస్లిం మైనార్టీ అసోసియేషన్ డైరీని నగరంలోని ఓ కల్యాణ మండపంలో శనివారం ఆవిష్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అల్తాఫ్, నేతలు బాషా, యూసఫ్, అలీబేగ్, అబ్బాస్ హుస్సేన్, పాషావలీ, ఖాజాఫీర్, రఫీ అహ్మద్, సలీమ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వృద్ధుడి మృతి



నెల్లూరు(క్రైమ్): ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన ఘటనపై సౌత్ ట్రాఫిక్ పోలీసులు కేసును శనివారం నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. కొండాయపాళెం గేట్ సమీపంలో భిక్షాటన చేసుకొని దుకాణాల వద్ద రాత్రి వేళ సాయి శ్రీను (60) నిద్రించేవారు. ఈ క్రమంలో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కొండాయపాళెం గేట్‌కు వెళ్లే రోడ్డు పక్కన పడుకొని ఉండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. 108 సాయంతో జీజీహెచ్‌కు స్థానికులు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించారు. మృతుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వివరాలు తెలిసిన వారు తమను సంప్రదించాలని సౌత్ ట్రాఫిక్ పోలీసులు కోరారు.

పారిశుధ్య కార్మికుల శ్రమను గుర్తిద్దాం



ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న దయాకర్‌రావు

నెల్లూరు సిటీ: పారిశుధ్య కార్మికుల శ్రమను గుర్తించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సింహపురి హాస్పిటల్ డాక్టర్ దయాకర్‌రావు పేర్కొన్నారు. నగరంలోని హాస్పిటల్, ఇంటి వద్ద పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు ఆర్థిక సాయాన్ని ఆయన అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నెల్లూరు(దర్గామిట్ట): అల్లూరు మండలం వెస్ట్ గోగులపల్లికి చెందిన దాసరి సాయికుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.80 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాలుడి తండ్రి గోపాల్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శనివారం అందజేశారు. తన సోదరుడు వేమిరెడ్డి కోటారెడ్డి ఆధ్వర్యంలో తన నివాసంలో చెక్కును ఎంపీ అందజేశారు. పుచ్చలపల్లి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతిని సుఖసంతోషాలతో జరుపుకోవాలి

నెల్లూరు(బారకాసు): సంక్రాంతిని ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని మేయర్ స్రవంతి శనివారం ఒక ప్రకటనలో కాంక్షించారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలను ఆమె తెలియజేశారు.

నెల్లూరు(క్రైమ్): జిల్లా ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలను ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి తెలియజేశారు. పండగను సంతోషంగా జరుపుకోవాలని కాంక్షించారు.

చిన్నబజార్ ఇన్‌స్పెక్టర్ బాధ్యతల స్వీకరణ



నెల్లూరు(క్రైమ్): చిన్నబజార్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా అశోక్‌కుమార్ బాధ్యతలను శనివారం స్వీకరించారు. ఎస్సైలు సైదులు, సుధీర్, సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు, పేకాట, అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీకి పరామర్శ

నెల్లూరు (పొగతోట): రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడి కోలుకుంటున్న తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో ఏపీజీఈఎఫ్ నేతలు శనివారం పరామర్శించారు. ఏపీజీఈఎఫ్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్‌రావు, జిల్లా జనరల్ సెక్రటరీ దేవిరెడ్డి రమణారెడ్డి, సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరీష్‌రెడ్డి, జిల్లా ట్రెజరర్ బాలు, వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జనహిత, వాత్సల్యకు విరాళం



నెల్లూరు(బృందావనం): కొండాయపాళెం రోడ్డులోని జనహిత – వాత్సల్య కేంద్ర నిర్వహణకు రూ.1.08 లక్షలను ఫిజీషియన్ కోటేశ్వరరావు, రెడ్ క్రాస్ సొసైటీ కేన్సర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి శనివారం అందజేశారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఆశ్రమ నిర్వాహక కార్యదర్శి సాంబశివరావుకు ఇచ్చారు.

నిత్యావసర సామగ్రి వితరణ

జనహిత – వాత్సల్య కేంద్రానికి నిత్యావసర సామగ్రిని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిమండలం ఆంజనేయవర్మ అందజేశారు. తన కుమారుడు రాజానితిన్ జన్మదినాన్ని పురస్కరించుకొని వీటిని వితరణ చేశారు. ఏపీజీఈఎఫ్ చైర్మన్ చేజర్ల సుధాకర్‌రావు, మానవ సేవే మాధవ సేవ టీమ్ సభ్యులు, ఎన్జీఓ నేతలు మన్నేపల్లి పెంచలరావు, బండారు వెంకటేశ్వర్లు, బాలు, మల్లికార్జున, పరిమళ, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, గిరి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు



గిఫ్ట్ బాక్సును అందజేస్తున్న అధికారులు

నెల్లూరు(బారకాసు): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు వర్తింపజేయాలని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు సూచించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై పొదలకూరు రోడ్డు, చిల్డ్రన్స్ పార్కు రోడ్డులోని సాయిబాబా మందిరం వద్ద ప్రచార వాహనం, శిబిరాల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారికి గిఫ్ట్ బాక్సులను అందజేశారు. సంకల్ప యాత్ర కన్వీనర్లు రాధాకృష్ణగౌడ్, రవిశంకర్, అశోక్, రాజేశ్వరి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు శరత్‌చంద్ర, సెక్రటరీ హేమావతి, ఏఈ చాణక్య తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా భోగి తోట ఉత్సవం



నెల్లూరు(బృందావనం): సంక్రాంతిని పురస్కరించుకొని నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో ఆండాళ్ అమ్మవారి భోగి తోట ఉత్సవాన్ని వేడుకగా శనివారం నిర్వహించారు. న వాబుపేటలోని బుజ్జమ్మతోట వరకు ఉత్సవం సా గింది. అనంతరం స్వామివారికి పూజా కార్య క్రమా లను శాస్త్రోక్తంగా జరిపారు. ఈఓ వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిత్యావసర సామగ్రి అందజేత



నెల్లూరు(బృందావనం): అందరూ సంతోషంగా ఉండటమే పండగ అని నుడా చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ పేర్కొన్నారు. స్టోన్‌హౌస్‌పేటలోని ఎస్పీఎస్ కల్యాణ మండపంలో మన సంక్రాంతి.. మన పెద్దల పండగ కార్యక్రమాన్ని ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం, దాతల సహకారంతో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలైన 600 మంది ఆర్య వైశ్య కుటుంబాలకు రూ.రెండు వేల విలువజేసే నిత్యావసర సామగ్రిని పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కోట సూర్యనారాయణ, అర్బన్ ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడు పేర్ల సీతారామారావు, కార్యదర్శి బైసాని జ్యోతిప్రసాద్, వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన పాటల పోటీలు



అన్వర్‌బాషాను సత్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజ హాల్లో సంక్రాంతి సంబరాలను శాంతి కల్చరల్స్ నిర్వాహకుడు అమానుల్లాఖాన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గులు, పాటలు, నృత్య పోటీలు అలరించాయి. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. సినీ కథా రచయిత అన్వర్‌బాషాను సత్కరించారు. వంశీకృష్ణారెడ్డి, శ్యామ్‌ధన్, శింగంశెట్టి మురళీమోహన్‌రావు, శ్రీమన్నారాయణ, సుధావాణి, కేతా సుబ్బారావు, ఏకే రాయల్, జయలక్ష్మి, దగ్గుపాటి రాధాకృష్ణ, షఫీ పాల్గొన్నారు.

నేత్రపర్వంగా వెంకటేశ్వరుడి కల్యాణం



నెల్లూరు(బృందావనం): శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో శ్రీదేవీ, భూదేవీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని కనులపండువగా శనివారం నిర్వహించారు. ఉభయకర్తలుగా దేశ్‌పాల్‌సింగ్, దేవకీదేవి దంపతులు వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లుగుప్తా, రత్నం, కోశాధికారి మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): సంక్రాంతిని పురస్కరించుకొని 47వ డివిజన్లోని గుప్తా పార్కు సెంటర్‌లో గల సిటీ స్కూల్ వద్ద ముగ్గుల పోటీలను కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ ఆచారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేసిన అనంతరం నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మాట్లాడారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం కుక్కలగుంటలోని మహాలక్ష్మమ్మ ఆలయం వద్ద నెల్లూరు జిల్లా వన్నెకుల క్షత్రియ, అగ్నికుల క్షత్రియ సంఘ క్యాలెండర్లను ఆవిష్కరించారు.

కోడి పందేల స్థావరాలపై దాడి

నెల్లూరు రూరల్: కోడూరుపాడు శివారులోని పెన్నా పరీవాహక ప్రాంతంలో కోడి పందేల స్థావరాలపై రూరల్ సీఐ సుబ్బారావు, ఎస్సై లక్ష్మణ్ తమ సిబ్బందితో కలిసి దాడులను శనివారం సాయంత్రం నిర్వహించారు. తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొని వారి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆరు పందెం కోళ్లను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చనున్నామని సీఐ తెలిపారు.